"రొమాన్స్ ఎట్ ది బిగినింగ్ ఆఫ్ యూత్... రొమాన్స్ యిన్ మిడ్ డ్రీమ్స్... రొమాన్స్ యిన్ డీప్ లవ్... అందమైన ప్రతి అనుభవం ఓ కమనీయమైన సప్తవర్ణచిత్రమైతే... ఈ అపురూపమైన ఆల్బంలో నీ ప్రతి ఫొటో నా ఊహలకి ఊపిరులు పోసేదే... ఎన్నేళ్ల తర్వాత తెరిచి చూసినా మల్లెపూల పరిమళంగా స్వచ్ఛంగా, అందంగా మెరిసిపోయే నీ రూపం... నిజం స్వప్నా... నీ గురించి కమ్మటి కలలే నా ప్రాణం... ఐ లవ్ మై డ్రీమ్స్... రియల్లీ ఐ లవ్ యూ స్వప్నా..."

నవ్వినప్పుడు ఆమె ఎద సుతారంగా కదులుతూంటే సముద్రపుటలలు వయ్యారంగా ఊగినట్టయి గిలగిల్లాడిపోతున్నారతను.


"చెప్పు స్వప్నా... నువు 'ఊ' అనే క్షణం కోసం కోటి కళ్లతో ఎదురు చూస్తున్నాను తెలుసా?"

హఠాత్‌గా నవ్వాపి సీరియస్‌గా చూస్తూ అంది స్వప్నరేఖ.

"అయామ్‌సారీ బావా... నీకు నేనంటే పిచ్చిఇష్టమని తెలుసు. కానీ నాకు కాబోయే భర్తని గురించి నాకు ఎన్నో ఆశలు

# స్వర్గానికి నిచ్చెనలు

● అక్కపెద్ది వెంకటేశ్వరశర్మ



గోల్డ్ కలర్ రేపర్ మధ్య చుట్టిన ఆల్బమ్‌ని తెరుస్తూ ఓరగా భీషపతి వేపు చూసింది స్వప్నరేఖ.

తన అర్థనంతా ఉపయోగించి పదేళ్లుగా నేర్చుకున్న ఫొటోగ్రఫీ అనుభవాన్నంతా రంగరించి అందంగా, అపురూపంగా ఊరి బయట రాజుగారి తోటలో తీసిన ఫొటోలని ఆల్బంలో అతికించి వాటిని ఆమె మెచ్చుకోబోయే క్షణం కోసం ఊపిరి బిగబట్టి చూస్తున్నారు భీషపతి.

ఒక్కో లీఫ్ తిరగేస్తుంటే స్వప్నరేఖ కళ్లు గర్వంతో తళుక్కుమంటున్నయ్. సృష్టిలోని అందాలన్నిటినీ గుదిగుచ్చినంత స్టయిల్‌గా, స్మార్ట్‌గా కనిపిస్తోందా ఫొటోల్లో ఆమె రూపం.

అపురూపంగా ఆమెకేసి చూస్తూ అన్నారతను.

"నిజం స్వప్నా... ప్రింట్స్ వేస్తుంటే ఫొటోలకి కూడా నా దిష్టి తగులుతుందని భయం వేసింది తెలుసా... అసలింత అందంగా ఎలా పుట్టావ్? బ్రహ్మదేవుడు సరస్వతీదేవితో హుషారుగా ఉన్న మూడ్‌లో

పరాగ్గా వంద వంది అమ్మాయిలకి కేటాయించిన సౌందర్యాన్నంతా ముద్ద చేసి ఒక్కనీ శరీరానికే అతికించి ఉంటాడు కదూ..."

ఫక్కున నవ్వింది స్వప్నరేఖ.

అతడి పోలికకి కాదు - తన మీద వెర్రి ప్రేమతో వ్యామోహంతో పిచ్చివాడిలా తన ముఖంలోకి చూసే అతడి కళ్లలో కదలాడే కోరికని చూసి!

నవ్వుతూ కవ్విస్తోందో కవ్విస్తూ నవ్వుతోందోగానీ అలా ముందుకి ఒంగి

ఉన్నయ్. ఈ ఫోటోగ్రాఫర్ బ్రతుకులో నెలకి మహా అయితే ఓ రెండు వేలు సంపాదిస్తావేమోకదూ... ష్... టపటపా ఓ పది

'కొడాక్' ఫిలిం రీల్లు కొని నా అందాలని ఫొటోలు తీయాలన్న పర్స్‌ని చూసుకోవాల్సి వస్తుంది కదూ... అయామ్ సారీ... నాకు .కాబోయే భర్త ఓ బిజెనెస్‌మేగ్నెట్ కావాలి. లేదా ఏ ఐ. ఏ. యస్ ఆఫీసరో అయిండాలి. ఓ సియలో కారుని మెయిన్‌టైన్ చేయ గలగాలి. లగ్జరీస్‌కే కాదు... రొమాంటిక్ లైఫ్‌ని హాయిగా ఎంజాయ్ చేయాలన్నా ఖరీదైన బెడ్‌రూం ఉండాలి. వాటర్ బెడ్ మీద తప్ప నేను మగాడితో ఎంజాయ్ చేయటాన్ని ఊహించుకోలేను. డైనమిక్ పర్సనాలిటీ... హోదా... డేషింగ్ నేచర్... అందమైన పేరూ ఉండాలి. నా పేరెంత స్టయిల్‌గా ఉంది. స్వ...ప్న... రే...ఖ... నీ పేరు నా పేరు పక్కన అసహ్యంగా ఉండదూ.''

గుండెల్లో కసుక్కున పదునైన శూలాన్ని గుచ్చినట్టు విలవిల్లాడిపోయాడు భిక్షపతి.

''నిష్ఠూరంగా చెప్తున్నాననుకోకు. జమా ఖర్చులు రాసుకుంటూ ప్రతిరోజూ తడుము కుంటూ గడిపే మిడిల్‌క్లాస్ బడ్జెట్ లైఫ్... ఓ హెల్... నేను కనీసం ఊహించలేనుకూడా... ఐకాంట్''


భిక్షపతి గుండె భళ్లున బ్రద్దలైంది. పదేళ్లుగా మౌనంగా మనసులో గూడుకట్టుకున్న ప్రేమ పీకని పిసికేసినట్టు గిజగిజలాడిపోయాడు.

''సారీ బావా... నా ఆశలు ఎవరెస్ట్ అంత ఎత్తయితే... నీ స్తోమత పసిఫిక్ అంత లోతు... మన జోడీ... ష్.''

నిశ్చేష్టుడైపోయాడు భిక్షపతి.

తన చేతిలో కెమెరా ఎప్పుడు నేల మీదకి జారిందో... భళ్లున బ్రద్దలైందో కూడా తెలియనంత డీప్‌షాక్ అతడిలో!

★★★★★



స్వప్న రేఖ...

మనిషిలో మాధుర్యాన్ని కదిలించేంత అందంగా ఉంటుందామె ఒళ్లు.

మగాడిలో ఆవేశాన్ని కవ్వించేంత తమాషాగా ఉంటయ్ ఆమె కళ్లు.

నరాల్లో సెక్స్‌ని నిద్దరలేపే ఓ విధమైన హస్కీటోన్‌తో ఆమె మాట్లాడుతూంటే చెవుల్లో రహస్యంగా గుసగుసలాడినట్టే ఉంటుంది.

అలాంటి స్వప్నరేఖ ముందు మోకాళ్ళ ముందు కూచుని ప్రేమగా తన చేతిలో డైమండ్ రింగ్‌ని చూపిస్తున్నాడో పాతికేళ్ల యువకుడు.

ఆనందరావ్ అతడి పేరు.

''మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే.''

అందంగా హుందాగా నవ్వింది స్వప్న రేఖ ఆరింగ్‌ని అతడు తన కుడి చేతి వేలికి తొడుగుతూంటే.

ఆ రింగ్ కనీసం పదివేల ఖరీదుంటుందని తెలుసామెకి.

తెల్లటి వేలికి మెరిసిపోతూన్న రింగ్‌ని అపురూపంగా చూస్తూ అన్నాడు ఆనందరావ్.

''స్వప్నా... మనం కలిసి ఆరు నెలలైంది కదూ... ఈ కొద్ది రోజుల్లోనే నీ మీద ప్రేమతో పిచ్చెక్కిపోతోంది తెలుసా?''

''అచ్చా'' కిలకిలా నవ్విందామె ఒయ్యారాలుపోతూ.

''స్వప్నా...''

ఏమిటన్నట్టు చూసిందామె - విశాలమైన కాటుక కళ్లని యింకా విశాలంగా చేస్తూ.

ఆ కళ్లు తనని హిప్నటైజ్ చేస్తున్నట్టు మంత్రించినట్టు అలానే చూస్తూండిపోయాడు. మైమరచి మాట మరచి శిలలా నిలబడ్డ అతడి ఉంగరాల జుట్టుని చేత్తో చెరిపేస్తూ అందామె.

''ఏంటో చెప్పు, ఆనంద్.''

''ఇవాళ డాడీతో మాట్లాడాను...''

''ఏమన్నారు?''

''అనుకున్నంతా అయింది. పది లక్షల కట్నం యిచ్చే ఏ పిల్లనైనా సరే కోడలిగా తీసుకొస్తే ఒప్పుకుంటానన్నారు.''

''నువ్వేమన్నావ్?''

''నిన్ను తప్ప ఎవరినీ చేసుకోనని ఖచ్చితంగా చెప్పేశాను.''

''ఆయనేం చేశారు?''

''రంకెలేశారు... మండిపడ్డారు... సినిమాల్లో సీన్‌లానే... తన ఆస్తిలో చిల్లి గవ్వ కూడా యివ్వనన్నారు నిన్ను చేసుకుంటే.''

''మరి నువ్వు...''

''చిల్లిగవ్వగాదుగదా... అయింటి పూచిక పుల్ల కూడా వద్దని వచ్చేశాను.''

''వచ్చేసి...'' అర్థోక్తిగా ఆగిందామె.

''నిన్ను నా హృదయరాణిగా చేసుకుంటాను. నా గుండె గుడిలో నిన్ను దేవతగా ప్రతిష్ఠించుకుంటాను. ఆస్తి లేకపోతేనేం... ఏదో ఓ జాబ్ సంపాదించి నిన్ను పోషించుకుంటాను. ఈ ఊరికి దూరంగా ఎక్కడికైనా వెళ్లిపోయి...''

''వెళ్లిపోయి... ఏం చేద్దామంటావ్?'' అదోలా ధ్వనించిందామె కంఠం.

''ఏమైనా చేస్తాను. మైనేప్యార్‌కియాలో సల్మాన్‌ఖాన్‌లాగా నీ ప్రేమ కోసం కూలిపని చేసైనా... నా ఆఖరి రక్తపు బొట్టు నేల రాలే దాకా పని చేసి నిన్ను పోషించుకుంటాను.''

''ష్... యూ ఆర్ ఎ ఫూలిష్ థింగ్.'' ఊరించటం మహాపాపం తెలుసా?''

ఆశగా ధ్వనించింది రమాకాంత్ కంఠం.

కొద్దిగా జారిన పైట చాటునించి సమున్నతంగా కనిపిస్తూన్న స్వప్న రేఖ స్తనద్వయంకేసి చూస్తున్నకొద్దీ అతడిలో కాంక్ష క్షణక్షణానికీ పెరిగిపోతోంది.

''నిన్ను చూస్తే ఏమనిపిస్తోందో తెలుసా?'' బుగ్గలో నాలుకని వృత్తంగా తమాషాగా కదిలిస్తూ జారిన పైటని సర్దేసుకుందామె ఏమీ జరగనట్టుగా.

''ఏమనిపిస్తోంది? నీ అందానికి దాసోహమై పిచ్చెక్కిపోయి నీ స్పర్శ కోసం తహతహలాడిపోతున్న వెర్రివెధవలా కన్పిస్తున్నాను కదూ.''

''ఊహూ...'' నవ్వింది స్వప్నరేఖ అతడి గుండెల్లో [illegible]వనపు తుఫాన్లని సృష్టించేంత సమ్మోహనంగా.

''మరి...''

ఉక్రోషంగా చూస్తున్నా

డతను.

పరిచయమైన నాలుగు నెలల్లోనే తనలో ప్రేమాగ్నిని రగిల్చి ఆమె కోసం పడి చచ్చిపోయేంతగా పిచ్చెక్కించి అందీ అందకుండా ఊరిస్తూ తనని కవ్విస్తున్న ఆమె మీద తీరని కసితో రగిలి పోతున్నాడతను.

మూతిని సున్నాలా కదిలిస్తూ అంది చిలిపిగా.

"జేబులో డబ్బుల్లేనప్పుడు అద్దాల బీరువాలో కనిపించే రంగుల రసగుల్లాలని చూసి నోరూరే పిల్లాడు పెదాల్ని తడుపుకుంటాడే... అలా."

ఆమె ఏమందో అర్థంకాగానే ఎర్రగా కందిపోయింది రమాకాంత్ ముఖం. ఆపుకోలేని తమకంతో ఆమెని విసురుగా మీదకి లాక్కున్నాడు.

ఒడుపుగా జారిపోతూ అంది గడుసుగా.

"లైసెన్స్ వచ్చేదాకా డ్రైవింగ్ చేయ కూడదు తెలుసా?"

"అందుకే లైసెన్స్ ఇచ్చేయమంటు న్నాను తొందరగా. మిసమిసలాడే మారుతీకారుని కాంపౌండ్‌లో పెట్టుకుని లైసెన్స్‌గా ఉండగలరా ఎవరైనా?"

"నన్నడిగితే ఏం లాభం... మీ డాడీనడుగు."

"ప్చ్... ఒప్పుకోడు... చెప్పాగా... నాకు మేనరికం ఉంది."

"నీ మరదలు నచ్చలేదని చెప్పు..."

"ఊహూ... ఒప్పుకోడు... గట్టిగా పోట్లాడితే యింట్లోంచి బయటకి అందమైన

పొమ్మంటాడు మా డాడీ."

"ఆస్తిలోనీ వాటా పంచి యివ్వమని అడిగేసెయ్."

"అమ్మ బాబోయ్..." భయంతో రెపరెపలాడినయ్ రమాకాంత్ కళ్లు.

"ఏం..."

"మా డాడీ రిటైర్డ్ ఆర్మీకల్నల్ తెలుసా?"

"సోవాట్?"

"ఊహూ. ఎదురు తిరిగితే తుపాకీతో షూట్ చేయగలడు కూడా."

"మరెలా?"

ఆలోచిస్తూ ఉండిపోయాడు కొద్దిసేపు. ఆ తర్వాత అన్నాడు హుషారుగా.

"నా పేరు మీద సేవింగ్స్ ఎకౌంట్‌లో పాతికవేలున్నయ్..."

"ఉంటే?"

"అవి తీసుకొచ్చేస్తాను. మనం ఎటైనా వెళ్లిపోయి పెళ్ళిచేసుకుందాం. ఆ డబ్బుతో ఏదైనా బిజినెస్ చేస్తాను. వచ్చే లాభంతో మనం హాయిగా..."


"పాతిక వేలతో బిజినెస్... లాభాలు... సిటీలో ఏ కాస్త గిరాకీ ఉన్న సెంటర్లోనైనా పాతికవేలు పగిడీ కట్టినా ఓ షాప్ కూడా అద్దెకి దొరకదు తెలుసా?"

"మరెలా?... నాకు డ్రైవింగ్ వచ్చు. ఆటో నడిపైనా మనం హాయిగా ఉండచ్చు."

తన భుజం మీద రాస్తున్న అతడి చేతిని విసిరికొట్టింది స్వప్నరేఖ.

భరాల్న లాన్ మీంచి లేస్తూ అంది హేళనగా.

"సారీ రమా... ఆటో నడిపేందుకు నువు సిద్ధంగా ఉన్నా ఆటో డ్రైవర్ భార్యగా బ్రతకడానికి నేను దిగజారిపోలేను. తండ్రికి



దర్శక, నిర్మాతలు అరిగిపోయిన పాత గ్రామ్‌ఫోన్ రికార్డ్ వంటి మాటలనే మళ్ళీ వినిపిస్తున్నారు. మొన్నొక ప్రెస్‌మీట్‌లో 'ఇద్దరి మనస్సుల కలయికే పెళ్ళి' అని ఏదో పరమసత్యాన్ని వెలిబుచ్చారు దర్శకుడు కోడి. ఈయన దర్శకత్వం వహించే 'పెళ్ళి' చిత్రంలో నవీన్, మహేశ్వరి, పృధ్వి, మల్లిఖార్జునరావు ముఖ్యపాత్రధారులు. సంగీతం ఎస్.వి. రాజ్‌కుమార్, మాటలు సత్యమూర్తి.

భయపడి పారిపోదామనే పిరికివాడివి... నువు నా కోరికలేం తీర్చగలవు... గుడ్‌బై..."

క్షణంపాటు మళ్లీ జారిన పైట చాటు నుంచి పచ్చగా, పుష్టిగా ఉబుకుతున్నట్టున్న ఆమె రొమ్ములవైపు ఆశగా చూస్తూండి పోయాడతను.

"ప్లీజ్ స్వప్నా... నన్నిన్ను ప్రేమించు..."

"సారీ..." చేతిలో గడ్డిపరకల్ని అతడి ముఖం మీద విసిరేసిందామె.

★★★★★

మల్లెల ముగ్ధత్వం, సన్నజాజుల స్నిగ్ధత్వం, గులాబీల గుబాళింపూ, సంపెంగల సౌరభం, మెరుపుతీగలాంటి స్ట్రక్చర్, వెన్నలోని మృదుత్వం, మత్తుగా చూసే కళ్లూ, చిన్న నోరూ, నవ్వినపుడు తళతళలాడే పలువరసా, పచ్చగా మిసమిసలాడుతున్న బుగ్గలపై పరే తాపంగా అందామె.

"స్వప్నా..." షాక్ తిన్నట్టు తలెత్తాడతను.

"నాకోసం నువ్వెంత త్యాగాలు చేయడా నికి రెడీగా ఉన్నా నీ కోసం నేనంత కష్టాలుపడి పూట గడవటం కోసం పనిచేసే కూలివాడి భార్యగా బ్రతకలేను."

"అంటే... నువు నిజంగా నన్ను ప్రేమించ లేదా... నన్ను నన్నుగా..."

"అఫ్‌కోర్స్... ప్రేమించాను... యాభయ్ లక్షల ఆస్తికి ఏకైక వారసుడిగా మాత్రమే" నిశ్చేష్టుడైపోయాడు ఆనందరావ్.

"రాక్షసి..." ఉన్మాదంగా అరిచాడు.

"టేకిటీజీయార్... లైఫీజ్ లైకిట్" అందామె చాలా కూల్‌గా!

★★★★★

"విస్తట్లో పంచభక్ష్య పరమాన్నాలు వడ్డించి అతిధిని తిననీయకుండా సొట్టలూ... పుష్టిగా నిండుగా కన్పించే వెన్న ముద్దల్లాంటి వక్షోజాలు, మీగడ తరకలా నిగనిగలాడే పల్చటి పొత్తికడుపూ, చీరలోంచే స్పష్టంగా కన్పించే బలమైన తొడలూ...

అద్దంలో చూసుకుంటున్న స్వప్న రేఖ అసహనంగా నిట్టూర్చింది.

తనని చూసిన ప్రతిమగాడూ తనకేసి పిచ్చి చూపులు చూస్తాడని ఆమెకి తెల్సు. భీమపతి బావ- ఆనందరావ్- రమాకాంత్- హేమంత్- రమేష్‌రెడ్డి- సురేష్‌బాబు... ప్రత్యూష్... వరసగా మూడేళ్ల కాలంలో ఏడుగురు మగాళ్లు ఆమె జీవితంలో తారసపడ్డారు.

ఒక్కో పేరునీ ఆశగా డైరీలో రాసుకునేది... చిరాగ్గా కొట్టేసేది కూడా!

ఆమె అందానికి కళ్లు చెదిరి అనుభవిం చాలనే కాంక్షతో సొంతం చేసుకోవాలనే ఆరాటంతో దరిచేరబోయినా లొంగకుండా తెలివిగా అందీ అందనట్టు ఊరించి తప్పించుకునేది.

ఒక్కడంటే ఒక్కడు... ఒక్క వెధవతోనూ తను ఊహించుకున్న జీవితం చేజిక్కే అవకాశం కన్పించలేదు. ఎవరో ఒకడి భార్యగా జీవితాన్ని గడుపదల్చుకుంటే తనంటే పడిచచ్చే బావనే చేసుకునేది. బట్... దట్సనాట్ మై ఛాయిస్... తన గమ్యం సద్దుబాటు బడ్జెట్ జీవితం కానేకాదు-

తన ఆశలు ఖరీదైనవి- తన కోరికలు మరింత ఖరీదైనవి.

తన గమ్యం ఆకాశం అంచుమీది అందాల స్వర్గం! ఆ స్వర్గాన్ని అందుకోవడానికి తన అందమే పెట్టుబడి... ప్రయత్నమే మార్గం... నిరీక్షిస్తుంది... ఎన్నాళ్ళయినా... తను ఎన్నటికీ కాంప్రమైజ్ కాదు- దట్సాల్-

★★★★★

పాతికేళ్ల మిసమిసలాడే యవ్వనంలో తల్లి పోయాక బేంక్‌లో కేషియర్‌గా బ్రతుకుతెరువుకోసం పనిచేస్తుండగా ఆమె కల మన్మధరావ్ రూపంలో నిజమైంది!

ముప్పయ్ ఏళ్ల మన్మధరావ్ హాలీవుడ్ హీరోలా ఉంటాడు.

ఏ టాటాలకో ర్లాలకో వారసుడిలా రిచ్‌గా కన్పిస్తాడు.

ఫుల్ సూట్... సియెలో కారు. తన బేంక్‌లోనే పాతిక లక్షల ఎకౌంట్... తియ్యగా మాట్లాడే నేర్పు... ఆడపిల్ల గుండెల్లో గుబులురేపే చూపులు...

పేరులోనేకాదు- మనిషిలోనూ రసికత ఉందని పరిచయమైన నెల రోజుల్లోనే అర్థమైంది స్వప్నరేఖకి.

సియెలో కారులో అతడి పక్కన కూచుని గేట్‌వే బంజారా స్టార్ హోటల్లో డిన్నర్ తీసుకున్నప్పుడు తన కలల స్వర్గం కళ్ల ముందు ఢగేల్మని మెరిసినట్టయిందామెకి.

''రేపు ఢిల్లీ వెల్తున్నాను... సరదాగా రాకూడదూ...''

అతడి పిలుపుకోసమే ఎదురు చూస్తున్న స్వప్నరేఖ ఎగిరి గంతేసింది.

ఫ్లైయిట్‌లో లగ్జరీక్లాస్‌లో మొదటిసారిగా అతడి పక్కన కూచుని ప్రయాణిస్తూంటే మబ్బుల మధ్యలోంచి స్వర్గపు శివార్లు కన్పిస్తూన్న ఫీలింగ్ ఆమెలో.

తాజ్‌మహల్లో అతడి పక్కన నిలబడి ఫొటో దిగుతూంటే అప్రయత్నంగా భీమపతి బావ గుర్తొచ్చాడామెకి.

ఆలస్యంగానైనా తన ఊహల స్వర్గంలో ఒక్కో మెట్టూ ఎక్కుతోంది తను.

ఆ రాత్రి హోటల్ గదిలో...

''స్వప్నా...'' మత్తుగా కాంక్షగా ధ్వనించిందతడి కంఠం.

బిడియంగా బెడ్ మీద ముడుచుకుపోయిందామె.

''ప్లీజ్... చలేస్తోంది... కమ్ నియర్ మీ...''

పిలిచాడో పట్టిలాగాడో ఆమెకే తెలియదు పూలచెండులా ఒదిగిపోయింది.

అంతులేని మోహంతో అతడి పెదాలు ఆమె పెదాల్ని తాకినయ్.

ఆనందంతో వణికిపోతూ మత్తుగా అందామె.

''రియల్లీ అయామ్ లక్కీ.''

ఆమెని పూర్తి నగ్నంగా మార్చేస్తూ అన్నాడు మన్మధరావ్.

''ఇంత అందాన్ని దోచుకోవడానికే యింత దూరం వచ్చాననిపిస్తోంది.

''దోచుకోండి... దాచుకున్నా దోచుకున్నా యీ జీవితం మీదే'' మనస్ఫూర్తిగా తన యవ్వనాన్ని పూలపాన్పుగా పరిచింది.

పాతికేళ్ల యవ్వనంలో అందాలని తనివారా స్పృశిస్తూ కొంటెగా అన్నాడు.

''ఏంటీ... యింత వేడిగా ఉన్నావ్... నిప్పుల కొలిమిలా?''

''ఊ... పాతికేళ్లుగా కోరుకున్న మగాడికోసం దాటిన యవ్వనం సెగలు... కమాన్... ఆ సెగల్లో కాలిపో...''

పైకి లేస్తూన్న ఆమెని అదిమిపెడుతూ మెల్లి మెల్లిగా కాలిపోతున్నాడతను...

కరిగిపోతున్న ప్రతి క్షణాన్నీ ఓ అందమైన అనుభవంగా మార్చుకుంటూ.

★★★★★

సుందర స్వప్నలోకాల్లో తేలిపోతూ ఎప్పుడు నిద్రపట్టిందో తెలియని స్వప్నరేఖ బద్ధకంగా కళ్లు తెరిచింది.

బెడ్ మీద నలిగిన పువ్వులా తను... కానీ అతనేడీ!

ఆశ్చర్యంగా గదిలో నలువేపులా చూసింది... బాత్‌రూంలో... కారిడార్‌లో... ఎక్కడా లేడు మన్మధరావ్!

గంట... రెండు గంటలు... పదయ్యేసరికి భయంతో ఆమె గుండె బ్రద్దలైంది.

## గోలక్షేపం

-రాంపా

### 'మందు' స్మిత వదనారవిందం




'ప్రొహిబిషన్ ఎత్తేస్తున్నారట?!'
''అసలు ప్రొహిబిషన్ ఎప్పుడు పెట్టారు!

నాకు తెలియకడుగుతా?'

"నీకు ఏదీ తెలియదులే! ఏది ఏమైనా జబ్బులొచ్చే మార్గమే డబ్బులొచ్చే మార్గం."

"అదిగో! సుభాషితాలు అరిచే అరిచే యిక్కడదాకొచ్చింది. నిజంగా మంచివాణ్ణి ఎవరూ చెడగొట్టలేరు నిజమైన చెడ్డవాణ్ణి ఎవరూ బాగు చేయలేరు. ఆ సూత్రం మీదుంటే చాలు! అన్నీ సజావుగా సాగుతాయి"

"నీ సూత్రం నాకు అర్థం కావట్లేదు."

"నేరాలుంటేనే శిక్షలుంటాయి. రోగాలుంటేనే వైద్యం వుంటుంది. వింతలుంటేనే పండితులుంటారు అటుంటేనే ఇటుంటుంది. అటు ఇటు కాదు ఇటు అటు కాదు!"

"ఏంటో నాకేం అర్థం కావట్లేదు."

"అనుభవంతో చెప్పిన మంచిని ఎవరూ వినరు. అనుభవించి తెలుసుకుంటావనకుంటారే తప్ప."

"ఏంటో నాకసలు అర్థం కావట్లేదు."

"స్పీడుగా పోకు యాక్సిడెంటవుతుంది అని యాక్సిడెంటులో కాళ్ళు చేతులు పోగొట్టుకున్నవాడు చెబితే స్పీడ్‌గా పోయేవాడు వింటాడా? వినడు! వాడు కాళ్ళు విరగ్గొట్టుకుని యింకొడికి చెబుతాడు తప్ప."


"ఏంటో నాకస్సలంటే అసలు అర్థం కావట్లేదు."

"మరి నీకెలా చెబితే అర్థం అవుతుందో చెప్పు."

"ఆ మూత తెరిచి గ్లాసులో పోస్తేనేగాని నువ్వేది చెప్పినా నాకు అర్థం అవుతుంది."

"ఆ!"

# నగ్నంగా ఫుట్‌బాల్ జట్టు



లండన్‌లో స్థానికంగా జరిగే ఫుట్‌బాల్ పోటీలో పాల్గొంటానికి వచ్చింది. లండన్ జాకీవర్స్ టీమ్. అయితే ఆట ప్రారంభం కావటానికి కొంతసేపు. ఆటలో పాల్గొనే టువ్వెడు ఆటగాళ్ళు వేసుకునే బట్టల కిట్‌ని ఎవరో తస్కరించారు. ఆట ప్రారంభించే సమయం వచ్చినా బట్ట మాత్రం అందలేదు. నిర్వాహకుల పని తీరుకు కోపం వచ్చిన జాకీవర్స్ టీమ్. తమ నిరసనను వెరైటీగా తెలియజేయాలని బట్టలు విప్పి నగ్నంగా ఫుట్‌బాల్ ఆడటానికి సిద్ధపడ్డారు. కాని ప్రేక్షకుల, నిర్వాహకుల అదృష్టం. మ్యాచ్ ప్రారంభ సమయం కంటే ఐదు నిమిషాల ముందు ఆటగాళ్ళకి కిట్ అందించి ఊపిరి పీల్చుకున్నారు నిర్వాహకులు.

- డి.వి.యస్. నరేంద్ర.

ఢిల్లీలాంటి మహానగరంలో ఏం చేయాలో పాలుపోని స్థితిలో కొరియర్ కుర్రాడు తలుపు తట్టి ఓ కవర్‌ని యిచ్చి వెళ్లాడు.

వణికే చేతుల్తో కవర్ తెరిచిన స్వప్నరేఖ కాళ్లకింద భూమి చీలినట్టయింది. నెత్తిమీద పిడుగులు పడ్డట్టయింది. గుండెలు బ్రద్దలైనట్టయి బ్రతుకు దగ్ధమైనట్టయితే-

గుండ్రంగా అక్షరాలు తడితో మసకేసిన కళ్లకిలా కన్పించినయ్.

స్వప్నరేఖా!

నువ్వు అందగత్తెవని నీకు గర్వం. మగాళ్లని పిచ్చెక్కించే 'ఎంఛాంటింగ్' బ్యూటీ నీది. కానీ నీ ఆశలు మాత్రం... గర్వానికి రెక్కలు తొడిగినట్టుంటయ్... డబ్బు, జల్సాలూ, లగ్జరీలూ తప్ప నీకు మామూలు మనుషుల ప్రేమ కంటికి ఆనలేదు. నీ తృణీకారాగ్నిలో ఎంతమంది కాలి బూడిదైపోయారో నీకు తెలుసా? నాకు తెలుసు... నీ కోసం ఆల్బం తయారు చేసిన నీ పిచ్చి బావ భిక్షపతి నా క్లోజ్ ఫ్రెండ్.. నీ తిరస్కారం వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని కూడా నీకు తెలీయుదు కదూ... అందుకే... అందుకే తెలివిగా ఓ డబ్బున్న ఫ్రెండ్ మన్మధరావ్ సహాయంతో నీ మీదకి డబ్బువల విసిరాను. నీ అంతట నువ్వే నీ అందాన్ని నా ముందు పరిచావు నిన్ను లొంగదీసుకుని నీకు బుద్ధి చెప్పాలనే నా కసి చల్లారింది. కానీ-

నీ అంత నిర్దయ నాకు లేదు- అందుకే యీ ఆఫర్... నువ్వూహించుకున్నట్టు నేనో కోటీశ్వరుడిని కాదు- ఓ స్కూలు టీచర్ని... నా జీతం నెలకి మూడు వేలే... ఆ జీతంతో స్వర్గాన్ని తేలేను- సంసారాన్ని మాత్రం నడపగలను-

గడిచిన రాత్రివల్ల నువ్వేమీ కోల్పోలేదని అహంతో వెయిండికేస్తే- నీ యిష్టం... ఆశలమెట్లెక్కుతూ గడిపెయ్ జీవితాంతం-

ఏ మూలైనా నీలో కదలిక ఏర్పడితే... వెల్‌కమ్ టూ మై లైఫ్... యాజ్ మై వైఫ్-

- భైదిబై... నా పేరు మన్మధరావ్ కాదు- మల్లేశం.

